



# ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది:

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

- ఏఐ సాంకేతికతను ప్రతి ఒక్కరూ అవలంబించాలి
- సాంకేతిక పరిజ్ఞానంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి*
- శిక్షణలను సద్వినియోగం చేసుకుని పనిలో ప్రతిఫలింపజేయాలి



2

## వేసవి వేళ పిల్లలు జర భద్రం..

# నేటి నుంచి వేసవి సెలవులు

**సరదా ఈత... క్షణాల్లోనే విషాదం..తల్లిదండ్రులకు తప్పని కడుపుకోత**

**జమ్మికుంట, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**

వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లలు ఉత్సాహంగా గడపడానికి వాగులు, బావులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లే ప్రమాదం పెరుగుతోంది. కరీంనగర్ జిల్లాలోని మానేరు డ్యామ్ పరిసరాలు, కాల్వలు, బావుల వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు గతంలో అనేకం చోటుచేసుకున్నాయి. సరదాగా ఈతకు వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవగాహన లోపం, నీటి లోతు అంచనా వేయలేకపోవడం, ఈత రాకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చెరువులు, కాల్వల్లో పెరిగే మొక్కలు, నాచు కాళ్లకు చిక్కి బయటకు రాలేక మృతి చెందుతున్న ఘటనలు కూడా నమోదవుతున్నాయి. అలాగే బావుల్లో ఆటలాడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోవడం, ఒకరినొకరు తోసుకోవడం వంటి నిర్లక్ష్య చర్యలు కూడా ప్రాణనష్టాలకు దారితీస్తున్నాయి.



2



# జీవన్ రెడ్డి ఎపుడు పదవుల కోసమే పాకులాట

**అప్పడు'చెల్లని రూపాయి' ఇప్పడు ఎలా చెల్లుతుంది?...**

**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**

నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్‌లో అన్ని రకాల పదవులు అనుభవించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కేవలం మంత్రి పదవి రాలేదన్న సాకుతో పార్టీని వీడటం రాజకీయ నైతికత కాదని రాష్ట్ర సంక్షేమ

2

# క్లిష్ట శస్త్రచికిత్సలకు ఆశ్రయంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

2

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ మాతా-శిశు ఆసుపత్రి క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కూడా కేంద్రంగా మారుతోంది. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 14 ఏళ్ల బాలుడికి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించి అతని ప్రాణాలను రక్షించారు.

పెద్దపల్లి పట్టణానికి చెందిన బాలుడు వారం క్రితం కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. మొదట అతన్ని కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, గాయం చాలా క్లిష్టమైనదని, శస్త్రచికిత్సకు భారీ ఖర్చు అవుతుందని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాలుడి తల్లిదండ్రులు వారం రోజుల తర్వాత పెద్దపల్లి మాతా-శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్రదించారు.



# వ్యవసాయ పనిముట్ల పరికరాలు పంపిణీ

**సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి**



**ధర్మారం,ఏప్రిల్ (18 ప్రజాజ్యోతి న్యూస్):**

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గ్రామాల్లోకి వస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రూ.కోటి 74 లక్షలతో చేపట్టిన

2

## ఏఐ వినియోగంతో పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుంది:

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;**
ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* తెలిపారు. ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్ధవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు.ఃప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని, తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరు పరిమితంగా కాకుండా, అందులో నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలని అన్నారు.ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన, నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలకు సమయపాలనతో హాజరై, పూర్తి స్థాయిలో పాల్గొనాలని, నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

## జీవన్ రెడ్డి ఎపుడు పదవుల కోసమే పాకులాట

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీసీ ప్రెసిడెంట్ నందయ్యతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. గతంలో జీవన్ రెడ్డిని "చెల్లని రూపాయి" అని విమర్శించిన కేటీఆర్, ఇప్పుడు ఆయన్ని పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తున్నారో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అప్పుడు చెల్లని రూపాయి ఇప్పుడు బీఆర్ఎస్‌కు ఎలా పనికొస్తుందని ఎద్దేవా చేశారు,"జీవన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ఉంటే పార్టీని వీడేవారేనా?" అని మంత్రి ప్రశ్నించారు. రాజ్యసభ సీటు లేదా ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చి ఉంటే ఆయన కాంగ్రెస్‌లోనే ఉండేవారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆయన బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ నిర్వహిస్తున్న సభపై స్పందిస్తూ, అది పార్టీ బహిరంగ సభనా లేక జీవన్ రెడ్డి చేరిక సభనా అనేది స్పష్టం చేయాలన్నారు. పదేళ్ల అక్రమ సంపాదనతో జన సమీకరణ చేస్తున్నారని ఆరోపించారు."గత ప్రభుత్వంలా మేం అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం లేదు. బీఆర్ఎస్ సభకు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని నేనే స్వయంగా కలెక్టర్‌కు సూచించాను. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# వేసవి వేళ పిల్లలు జర భద్రం..

# నేటి నుంచి వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

వేసవి వేడిని తట్టుకోలేక గ్రామీణ, పట్టణ ప్రాంతాల పిల్లలు చెరువులు, బావులు, కుంటల వద్దకు వెళ్లడం సాధారణమైంది. అయితే తల్లిదండ్రులకు చెప్పకుండా స్నేహితులతో వెళ్లడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. ఈత రాని పిల్లలను స్నేహితులు ప్రోత్సహించడం, బావుల్లో దూకిన తర్వాత రక్షించలేకపోవడం వంటి పరిస్థితులు విషాదాలకు దారితీస్తున్నాయి. ఈత రాని పిల్లలను నీటి వనరుల వద్దకు పంపకూడదని, అవసరమైతే పెద్దల పర్యవేక్షణలోనే ఈత నేర్పాలని పేర్కొంటున్నారు.

**ఈతలో ప్రమాదాలకు ప్రధాన కారణాలు:**
పిల్లలకు నీటి వనరులపై సరైన అవగాహన లేకపోవడం, లోతు అంచనా వేయలేకపోవడం, సరదాగా పోటీలు పెట్టుకోవడం, పైనుంచి తలకిందులుగా దూకడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా క్వారీ గుంతలు, ప్రాజెక్టుల వద్ద నీటి లోతు ఎక్కువగా





ఉండటం, అడుగున రాళ్లు ఉండటం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి.

**ప్రతి ఏడాది పెరుగుతున్న మృతులు :**
వేసవి కాలంలో సరదాగా ఈతకు వెళ్లిమునిగి మృతి చెందుతున్న వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. గత నెలలో మానేరు వద్ద, తిమ్మాపూర్ కెనాల్ కాల్వలో, చెరువుల్లో మునిగి ఐదు గురు వేరు వేరుగా మృతి చెందారు. చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు జిల్లాలో తరచూ నమోదవుతున్నాయి. దీంతో తల్లిదండ్రులకు తీరని విషాదం మిగులుతోంది. కాబట్టి బావుల, చెరువుల వద్ద తల్లిదండ్రులు సమక్షంలో ఈత నేర్పించాలని నిపుణులు సూచిస్తున్నారు.

**సరదాల మాటున ప్రమాదాలు:**
**రామకృష్ణ గౌడ్ జమ్మికుంట పట్టణ సీఐ**

పిల్లలు సరదా పేరుతో బావులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లడం ప్రమాదకరమని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు. నీటి లోతు అంచనా తప్పితే క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఈతకు అనుమతించకూడదని, నేర్పాల్సి వస్తే తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే తగిన భద్రతా చర్యలతో నేర్పించాలని పేర్కొన్నారు. ఇలా జాగ్రత్తలు పాటించడం ద్వారా విహార యాత్రల సమయంలో సంభవించే ప్రమాదాలను నివారించి, చిన్నారుల ప్రాణాలను కాపాడవచ్చని ఆయన సూచించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ రమేష్ బాబు సూచించారు. చిన్నారులను ఒంటరిగా వదిలేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచాలని తెలిపారు. ముఖ్యంగా ఈతకు పంపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంత వరకు స్నేహితులతో ఒంటరిగా పంపకపోవడమే మంచిదన్నారు. పిల్లలకు ఆసక్తి ఉంటే తల్లిదండ్రుల స్వీయ పర్యవేక్షణ లో ఈత నేర్పాలని సూచించారు. నీటిలో ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే ఒడ్డుకు తీసుకువచ్చి వెల్లకిలా పడుకోబెట్టి అవసరమైతే కృత్రిమ శ్వాస అందించాలని సూచించారు. అనంతరం ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తరలించి తక్షణ చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు.

### వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించిన హీరోయిన్ అనన్య



**వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు.** – వేములవాడ

## క్లిష్ట శస్త్రచికిత్సలకు ఆశ్రయంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బాలుడిని ఆర్థోపెడిక్ వైద్యులకు చూపించారు. పరీక్షించిన వైద్యులు బాలుడి కుడి టిబియా ఎముక వెనుక-మధ్య భాగంలో తుక్కు తుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్ ఉన్నట్లు, అలాగే మోకాలి లోపలి భాగంలో గాయాలు ఉన్నట్లు గుర్తించారు.
ఈ నేపథ్యంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే విధంగా టైటానియం స్క్రూలను ఉపయోగించి ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ORIF) అనే క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించి ఎముకను సరిచేశారు. ఈ శస్త్రచికిత్సలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్ గౌడ్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్, అనస్థీషియా వైద్యుడు డాక్టర్ రామం పాల్గొన్నారు.
ఈ విజయవంతమైన శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందాన్ని మరియు ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు.
ఇదే సందర్భంగా ఆసుపత్రిలో అందు



బాటులో ఉన్న నవజాత శిశు సంరక్షణ కేంద్రం సేవలు, 2డి ఎకో పరీక్షలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలు వంటి సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ సూచించారు.ఆసుపత్రిలో ఉన్న సమయంలో పరిశుభ్రత, వాష్‌రూమ్ నిర్వహణ లేదా ఇతర సేవల విషయంలో ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని తెలిపారు. అవసరమైతే ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో కూడా ఇవ్వవచ్చని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే అన్ని వైద్య సేవలు ఉచితమని, ఎవరికి కూడా లంచం ఇవ్వవద్దని ప్రజలకు ఆయన స్పష్టం చేశారు.

## వ్యవసాయ పనిముట్ల పరికరాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేయడంతో పాటు ధర్మారం వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.ధర్మారం మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.ధర్మారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్ గ్రేడ్ చేశామని పదో తరగతి వరకు మినీ గురుకుల పాఠశాలలో సీట్లు 25 శాతం ఇతర వర్గాలకు 75శాతం ట్రైబల్ విద్యార్థులకు కేటాయిస్తామని మంత్రి వివరించారు. ధర్మారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గ్రామ సమస్యలపై ప్రజలు ఎవరు తన కోరకు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు రావద్దని వారంలో మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.మండలంలో మొక్కజొన్న సాగుచేసిన రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని ఇప్పటికే జగిత్యాల జిల్లాలో ప్రభుత్వం తరపున ఆరు మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అవసరమైన పక్షంలో ధర్మారం మండల కేంద్రంలో



మక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా ధర్మారం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను ఈ సందర్భంగా మంత్రి అందజేశారు. మండలంలోని 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒకరికి షాదీ ముబారక్ చెక్కు తో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈ సందర్భంగా మంత్రి పంపిణీ చేశారు. రూప్ల నాయక్, పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ డి.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వద్ద,తెలంగాణ , జాగృతి నాయకులు కూర సురేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ జాగృతి పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు విద్యార్థులు యువకులకు పెద్దపీట వేస్తూ నీళ్లు నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో మనకు సంపూర్ణంగా అందలేదు కాబట్టి ప్రశ్నించు ,పోరాడు పరిష్కరించు అనే నినాదంతో పోరాటం చేసే దిశగా కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్టీ పెట్టకముందే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పార్టీ నుండి నాయకులు పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరడం జరుగుతుందిపిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి సంస్థ స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవితక్క జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర ఆవిర్భావంలో తన పాత్ర చాలా గొప్పది అని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జాగృతి నాయకులు కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, వర్ధ సతీష్, జాగృతినాయకులు,ఎల్లారెడ్డిపేటమండల ఇన్చార్జి, కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ ఇంచార్జ్, ఎడ్ల రమేష్, మండల నాయకులు, ఓరుసు అశోక్, ఎర్ర నరసయ్య,, రంగారావు, నాయకపు స్వామి, పాల్గొన్నారు.



# బాల్క సుమన్‌కు ఆది శ్రీని వాస్‌ను విమర్శించే స్థాయి లేదు

**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి** :వేములవాడ పట్టణం లో ప్రెస్ మీట్ లో బాల్క సుమన్ మాట్లా డిన మాటలుకు పుల్కమ్ రాజు మునిసిపల్ చైర్మన్ సంద్రగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పట్టణ అధ్య క్షులు మాట్లాడుచు దొరల మో చేతి నీళ్లు తాగే వ్యక్తులకు అభి వృద్ధి ఏం తెలుసుపల్లెటూరులో పల్లె వెలుగు బస్సు లా ప్రతిరోజూ జనం మధ్యల ఉండే నాయకుడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమావా స్య కు, పౌర్ణమికి వచ్చే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు వేములవాడ రాజన్న ఆశీస్సు లతో ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవి వచ్చే అవకాశం ఉం దని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నర ఏళ్లలోనే పట్టణం ఎంతో అభి వృద్ధి చెందిందని, ఇది బీఆర్ఎస్ నే తలు గమనించాలని సూచించా రు. బాల్క సుమన్ అవే మాట లను ప్రజల్లోకి వచ్చి మాట్లాడితే తరిమికొట్టడం ఖాయమని విమ ర్శించారు. గత కెసిఆర్ పాలన అ లీబాబా 40 దొంగల తీరుగా సా గిందని వారు ఎద్దేవా చేశారు.



# ప్రకాష్ రాజ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## బీజేపీ యువమోర్చా నాయకులు డిమాండ్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;**ఇటీవల కేరళలో జరిగిన ఒక మీడియా సమావేశంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్ శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసి రామాయణాన్ని అవమానిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడారని బీజేపీ యువమోర్చా నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో శనివారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో బీజేపీ యువమోర్చా నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతమ్మలను వలస కూలీలుగా పేర్కొంటూ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఉప్పు కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి ఉమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, ముంజ రాజేందర్, షిండే శివసాయి, కుక్క అంజి, గాదాసి సతీష్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం

**జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్**



సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం తలసేమియా బాధితులకు కోసం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో స్థానిక కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్‌తో పాటు పలువురు న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, యువకులు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని అన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని అన్నారు. అనంతరం ప్రతిమ హాస్పిటల్ వారి సర్టిఫికెట్స్ ను జడ్జి గణేష్ రక్తదాతలకు అందజేశారు. సరిపిహెక్స్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, న్యాయవాదులు పడాల శ్రీరాములు, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యామ్ సుందర్, కోడం అజయ్, చీకటి సంతోష్, వంగల యుగేందర్ రెడ్డి, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, లెక్కల గంగాధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా జమ్మికుంటలో బీజేపీ నిరసన

## కాంగ్రెస్ వైఖరిపై బీజేపీ ఆగ్రహం.. రాస్తారోకో

**జమ్మికుంట,ఏప్రిల్18 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో మహిళా రిజర్వేషన్ 33% బిల్లుకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు వ్యతిరేకిస్తూ ఓటు వేయడాన్ని ఖండిస్తూ బీజేపీ నేతలు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కొలకాని రాజు, మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాలను పట్టించుకోకపోవడం యూపీఏ కూటమికి సిగ్గుచేటు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కూడా ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకుని తమ నిరసన తెలియజేయాలని హెచ్చరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు తప్పకుండా అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు నిరుపరాణి, కేస స్వరూప, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకూర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పూల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, పూల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి-**;పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డులో డ్రైనేజ్ సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ అక్కేపల్లి సుజాత క్రాంతి గారు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చైర్మన్ మల్లయ్య గారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్ లతో కలిసి శనివారం 10వ వార్డును సందర్శించారు. 10వ వార్డులో కూడా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించి, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం తమ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎలక్ట్రిషన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, జవాన్ వేణులాల్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# హిందు సమ్మేళనంకు విజయ వంతం చేయండి

**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి** :వేములవాడలో పట్టణం గవర్న మెంట్ కాలేజీ గ్రౌండ్లో హిందూ సమ్మేళనం ఈనెల 19వ తేదీన నిర్వహించబోతున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులుహాజరు కావాలి అని వేములవాడ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి వేముల వాడ బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జి వికాస్ బాబు కోరారు ఈ సందర్భంగా హిందూసమ్మేళనము కార్యక్రమం విజయవం తం గా నిర్వహించేందుకు డాక్టర్ చెన్నమనేని వికాస్ బాబు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్య క్రమము లో గడప కిషోర్ రావు తదితరులు పాల్గొన్నారు

# పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న...

**కొనరావుపేట,ఏప్రిల్.18(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిరూ.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ జిన్న అనుష, హాజరై చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై పోషకాహారం పై అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏనుగంటి దేవేంద్ర,ఆయా జిన్నా కవిత,గర్భిణీలు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.





## మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై 'మహా ధర్నా'..

**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి** :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోఆర్డినేటర్లు, పట్టణ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.స్థానిక పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, సామాన్యుల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ తన పోరాటాన్ని ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువజన కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యా సదస్సును విజయవంతం చేయండి: టిపిటిఎఫ్ పిలుపు

**జమ్మికుంట, ఏప్రిల్ 18 ( ప్రజాజ్యోతి ):**టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విద్యా లసదస్సును విజయవంతం చేయాలని జమ్మికుంట టిపిటిఎఫ్ అధ్యక్షుడు కొండపాక తిరుపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు.ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, "కామన్ స్కూల్ విధానం" అమలు అవసరమని స్పష్టం చేశారు. విద్యా హక్కుల సాధన కోసం సమగ్ర ఉద్యమం నిర్మించడమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్ హాజరుకానుండగా, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొననున్నారు. జాతీయ విద్యా విధానం, సామాజిక న్యాయం, విద్యా అసమానతలు, అంతర్జాతీయ రాజకీయాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాసిం, శ్రీనివాస్ తదితరులు ప్రసంగించనున్నారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, మండల జనరల్ సెక్రటరీ పాక కుమారస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం ఈసీ సభ్యురాలిగా ఏలేటి కవిత



**కొడిమ్యాల,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):-** మండలం డబ్బుతిమ్మయపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కవిత కమలాకర్ రెడ్డి శాతవాహన విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ సెక్రటరీ యోగితా రానా గురువారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.విశ్వవిద్యాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కవిత పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం



**గంభీరావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కోసం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నారి శక్తివంతం శక్తి వంద్దన్ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఆ బిల్లులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమే. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం. మాటల్లో మహిళా సాధికారత అని చెప్పుకుంటూ, చేతల్లో మాత్రం వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఇప్పటికైనా విపక్షాలు తమ సంకుచిత రాజకీయాలను పక్కనబెట్టి, మహిళల హక్కులను గౌరవిస్తూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి. లేకపోతే మహిళల తీర్పు ప్రజాస్వామ్యంలో వారికి తగిన గుణపాఠం చెప్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య పొన్నాల పల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున కోడె స్వప్న నాయకులు సీనియర్ నాయకుడు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ బండ దేవయ్య కృష్ణకాంతి యాదవ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ నవీన్ మధు నాయకుడు పాల్గొన్నారు.

## లివర్ సమస్యలకు ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదు

- లివర్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి ):**లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని.. ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని.. అనేక కారణాలతో లివర్ డ్యామేజ్ అవుతుందని మెడివకర్ వైద్యులు తెలిపారు . వరల్డ్ లివర్ డేను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా.. చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని.. నిరంతర అలసట, కండరాల క్రాంప్స్, తల తిరగడం, గుండె దడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే... లివర్ ఆరోగ్యాన్ని కూడా కాపాడినట్లే అన్నారు. కొన్ని క్యాన్సర్ల వల్ల కూడా లివర్ డ్యామేజి అయ్యే ప్రమాదం ఉందని, చెట్ల మందులు, పసర్లను నమ్ముకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు. వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ఫ్యాటి లివర్‌కు చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవముగా లివర్ పనిచేస్తుందని... లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్తీషియా డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారులు



**జమ్మికుంట, ఏప్రిల్18 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహించే సభకు జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట నుంచి ఉద్యమకారులు బయలుదేరారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి జమ్మికుంట మండలం నుంచి సుమారు 500 మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తనుగుల సర్పంచ్ జక్కె కిరణ్,వావిలాల సర్పంచ్ కొండ అర్జున్, చిన్నకోమటిపల్లి సర్పంచ్ ముడెడ్ల కుమారస్వామి తొపాటు మండలం లోని ఉద్యమకారులు పాల్గొన్నారు..



### తెలంగాణ గౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలు – తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం

**ముస్తాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్‌తో పోల్చడం పూర్తిగా అనుచితమని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేది అనేక సంవత్సరాల పోరాట ఫలితమని, అలాంటి చారిత్రక ఉద్యమాన్ని అవమానించేలా మాట్లాడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మరియు మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపు రావు, పల్లె సత్యం గౌడ్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.



## బేతిగల్ గ్రామంలో విషాదం... మాసాడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

**వీణవంక, ఏప్రిల్ 18 ( ప్రజాజ్యోతి ):**
వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాసాడి మాధవ రావు కుమారుడు మాసాడి శ్రీధర్ రావు అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, సీనియర్ పాత్రికేయులు రజాక్, పాపారావు తదితరులు మాసాడి మాధవ రావు కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. శ్రీధర్ రావు మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు. యువకుడి అకాల మరణం బేతిగల్ గ్రామాన్ని విషాదంలో ముంచింది.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై వివాదం

- **రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం, బీజేపీ ఆందోళన**




**ముస్తాబాద్: ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి ):**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక ధోరణిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ముస్తాబాద్ మండలంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల ఆకాంక్షలను గుర్తించి, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించడం ద్వారా మహిళల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దారి తీసారని తెలిపారు.


అయితే భారత జాతీయ కాంగ్రెస్ (కాంగ్రెస్) పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా మహిళల ఎదుగుదలను అడ్డుకుంటోందని, దేశవ్యాప్తంగా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని విమర్శించారు.

మండల అధ్యక్షుడు సౌల క్రాంతి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన స్కూటీలు, తులం బంగారం, ఆర్థిక సహాయం వంటి హామీలను అమలు చేయలేదని పేర్కొన్నారు. మహిళలు అబలలు కాదని, చట్టసభల్లో సమాన హక్కులు పొందేలా చేయడం బీజేపీ i లక్ష్యమని స్పష్టం చేశారు.

వంటింటికే పరిమితమైన మహిళలను చట్టసభల్లోకి తీసుకువచ్చి, పురుషులతో సమాన గౌరవం కల్పించడం బీజేపీ ప్రభుత్వ కట్టుబాటు అని నాయకులు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీకి తగదని, దేశ మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

## బీజేపీ నాయకురాలు భోగ శ్రావణిపై ఆరోపణలు అర్ధరహితం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు...**


డా॥ రాచకొండ యాదగిరి బాబు
B.J.P. జగిత్యాల జిల్లా అధ్యక్షులు
Mobile: 9963888999

తేది. 18/04/2026

భోగ శ్రావణి పైన కొంతమంది వ్యక్తులు చేసిన ఆరోపణలు అర్ధరహితం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్య ప్రచారాలు ఆపి వేయాలి

యాదగిరి బాబు, జిల్లా అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ

పార్టీ అంతర్గత వ్యవహారాలపై పార్టీ నుండి బహిష్కృతులైన కొంత మంది నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యం మరియు దారితప్పించే విధంగా ఉన్నాయి. రాష్ట్రమంతా అన్ని జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్షలు జరుగుతున్నాయి. దాంట్లో భాగంగానే పార్టీ ఆదేశాల మేరకు మధుసూదన్ రెడ్డి గారు జగిత్యాలలో కూడా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పార్టీలో లేని, బహిష్కరణకు గురైన కొంతమంది వ్యక్తులు బీజేపీ రాష్ట్ర నాయకురాలు డా.భోగ శ్రావణి గారిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అర్ధరహితమైనవి. ఇవి కేవలం వ్యక్తిగత అసంతృప్తి, స్వప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలు.తెలంగాణ లో అత్యధిక ఓట్లు సంపాదించిన బీజేపీ మహిళా అభ్యర్థి అయిన శ్రావణి మీద ఎలాంటి అవకాశం దొరకపోవడంతో ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలన్నీ పార్టీ ఆధ్వర్యంలో, ఎంపి అర్వింద్ గారి నాయకత్వంలో పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. ప్రక్రియ అంతా పార్టీ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా జరిగింది.

పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేయడాన్ని తక్షణమే ఆపివేయాలి. క్రమ శిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుంది.

యాదగిరి బాబు
జిల్లా బీజేపీ అధ్యక్షులు జగిత్యాల

**జగిత్యాలప్రతినిధి,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణిపై కొంతమంది వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాటిలో ఎలాంటి నిజం లేదని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు స్పష్టం చేశారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు.. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించామని, ఇది పార్టీ అంతర్గత ప్రక్రియలో భాగమని వివరించారు. ఇటీవల జరిగిన ఎన్నికలన్నీ ఎంపీ ధర్మపురి అర్వింద్ నాయకత్వంలో, పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా జరిగాయని యాదగిరి బాబు పేర్కొన్నారు. క్రమ శిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లు వీగి పోవడానికి**

## పూర్తి బాధ్యత బిజెపిదే

- **పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత**



**హుజురాబాద్, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** మహిళ రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి పూర్తి బాధ్యత బిజెపి దేనిని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత పత్రిక ప్రకటనలో తెలిపారు. బిజెపి నాయకులు కావాలని చిత్తశుద్ధితో ఈ బిల్లు పెట్టలేదని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని లబ్ధి పొందాలని చూసారే తప్ప మహిళా సాధికారతపై పూర్తి స్పష్టత లేదని తెలిపారు. డిలిమిటేషను బిల్లుకు మహిళా బిల్లుకు లింకు పెట్టడం కరెక్ట్ కాదని దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాహుల్ గాంధీ నిన్న పార్లమెంట్ లో కొట్లాడితే దాని పూర్తి బాధ్యత బిజెపి వహించకుండా అది కాంగ్రెస్ పార్టీపై నెట్టి మహిళలపై విద్వేషాన్ని రగిలించే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. నిజానికి మహిళా బిల్లు ప్రవేశ పెట్టడంలో అప్పుడు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ముందడుగు వేసిందని ఆ బిల్లు అమలుకు అప్పుడు సహకరించకుండా కేవలం ఎన్నికల లబ్ధి కోసమే బిజెపి ఉపయోగిస్తుందని మండిపడ్డారు. ఎన్నికలలో లబ్ధి పొందడంలో చేసిన ప్రయత్నం విఫలం కావడం వల్ల ఈరోజు రాహుల్ గాంధీ పై తెలంగాణ ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం మొదలుపెట్టారని ఈ ప్రచారాన్ని మహిళలంతా గమనిస్తున్నారని చెప్పారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకువెల్తామని వివరించారు. కాంగ్రెస్ పార్టీపై రాహుల్ గాంధీ పై రేవంత్ రెడ్డి గారి పై దుష్ప్రచారం మానుకోవాలని, బిజెపి చేస్తున్న కపట రాజకీయాన్ని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయటపెడతామని అన్నారు.

## ఇల్లందకుంటలో ఘనంగా 'పోషణ్ అభియాన్' సంబరాలు

- **గర్భిణీలకు శ్రీమంతాలు – చిన్నారులకు అన్నప్రాశన,**




**ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**ఇల్లందకుంట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషణ్ అభియాన్' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 15 మంది గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాలు నిర్వహించగా, నలుగురు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం జరిపించారు. చిన్నారుల విద్యా వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రీస్కూల్ మేళా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ దార సురేష్, ఎంఆర్ఓ భాస్కర్, ఎంపీడీఓ రాజేశ్వరరావు, ఎస్ఐ క్రాంతి కుమార్, ఐకేపీ ఏపీఎం స్వామి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ప్రీస్కూల్ మేళాలో ఏర్పాటు చేసిన విద్యా సామగ్రి, చార్టులను ఈ సందర్భంగా సీడీపీఓ సుగుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం ద్వారా వారికి మానసిక ఉల్లాసం, శారీరక బలం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, ధాన్యాలు, పౌష్టికాహార పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించగా అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళలు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బాల్య వివాహలపై అవగాహన

**కొడిమ్యాల,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):** మండలం అప్పారావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాలికకు, 21 ఏళ్లు నిండని బాలుడికి వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అలాంటి వివాహాలు నిర్వహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తారని చెప్పారు.అలాగే 1098, 181, 1930, 14567, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు.సందర్భంగా పోషణ పక్వాడా సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



**మహిళా బిల్లుకు వ్యతిరేకతపై**

## ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం

**కథలాపూర్, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** మహిళల సాధికారతకు దోహదపడే కీలక బిల్లును అడ్డుకోవడం మహిళల పట్ల వివక్షకు నిదర్శనమని కథలాపూర్ బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఈ చర్యను మహిళా సాధికారతకు చీకటి రోజుగా అభివర్ణించారు. "ఇండియా కూటమి డౌన్ డౌన్", "మహిళా బిల్లును అడ్డుకున్న మూర్ఖుల్లారా ఖబర్దార్" "కాంగ్రెస్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, းకథలాపూర్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, కాసోజీ ప్రతాప్, సునీల్, బీజేవైఎం నాయకులు ఆరే శివకుమార్, పిడుగు ఆనంద్ రెడ్డి, జిల్లా సత్యం, కల్లెడ ప్రసాద్,కంటే రాజాం, తునికి భూమయ్య, పాలేపు నరేష్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో చేరువ..డ్రగ్స్‌కు దూరం

**కొడిమ్యాల, ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):**వేసవి క్రీడా టోర్నమెంట్ల నేపథ్యంలో మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు వొడ్నాల రాజు యువతకు ఆదర్శంగా నిలిచారు. మండల, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు 22 టీషర్ట్‌లను స్పాన్సర్ చేసి పంపిణీ చేశారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక శక్తిని పెంచుతాయని తెలిపారు. క్రికెట్,వాలీబాల్,కబడ్డీ,అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో యువత ముందుకు రావాలని ఆకాంక్షించారు. గతంలో కూడా పలు క్రీడా శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన వొడ్నాల రాజు ఈసారి చేసిన స్పాన్సర్‌షిప్ యువతకు ప్రోత్సాహకరంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.





## ఇండియా కూటమి దిష్టి బొమ్మ దహనం

**బీజేపీ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్.**

**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి :**వేములవాడ నియోజకవర్గం పరిధిలో ఉన్న వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల శాఖ అధ్యక్షులు శ్రీ బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా బిల్లుకు వ్యతిరేకంగా స్పందించిన ఇండియా కూటమిపై నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహిళా బిల్లుకు మద్దతు తెలుపుతూ, దానికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ఆపదలో గురువుకు అండగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు.

**రూ.52 వేల ఆర్థిక సహాయం అందజేత**

సుల్తానాబాద్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):డ్యాన్స్ నేర్పిన గురువు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న విద్యార్థులు మానవతను చాటుకున్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న డాన్స్ మాస్టర్ అవినాష్‌కు ఆర్థిక సహాయం అందించారు.ఈ క్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి రూ .52,వేలు సేకరించి, అవినాష్ తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ,గురువుల పట్ల గౌరవం,కృతజ్ఞత భావం విద్యార్థుల్లో ఉండటం గర్వకారణమని తెలిపారు. ఇలాంటి సహాయక కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయినులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కొడిమ్యాల,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):**బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఐసిడిఎస్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో బాలల పరిరక్షణపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు.పిల్లల తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాలు,బాలకార్మిక వ్యవస్థ కోసం కృషి చేయాలన్నారు.సమావేశంలో సర్పంచ్ ల్యాగల రాజేశం,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ విజయవంతం చేయాలి

**ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే విజయ-రమణరావు**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 18: (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీ సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు, కీలక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సభ ఏర్పాట్లపై విప్ సమగ్రంగా చర్చించి, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు విస్తృతంగా ప్రజలను సమీకరించేలా కార్యాచరణ రూపొందించారు. విజయరమణరావు మాట్లాడుతూ, ప్రతి వార్డు, ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలను సభకు తరలించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా సభ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రవాణా, పార్కింగ్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ అక్కసు



**చొప్పదండి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి మహిళలకు అధికారం రాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ చొప్పదండి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చాకుంటా ఎక్స్ రోడ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ , డెలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఈ చరిత్రాత్మక బిల్లు ద్వారా నరేంద్రమోడి కి ఆ గౌరవం దక్కుతుంది అనే దురుద్దేశం తో వ్యతిరేకించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి దేశ మహిళలను , దేశ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ఈ దేశం మహిళలు , ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా సమాధి చేస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట కోటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్ ,కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి కాయిత సాయి ,ఐద మారుతి ,ఓబిసి మోర్చా అధ్యక్షులు గుంట రవి ,యువ మోర్చా అధ్యక్షులు పెద్ది వీరేశం, మల్యాల లక్ష్మణ్ , రమేష్, నెల్లి అనిల్ ,దొంతిసారపు సంపత్, కంకణాల రాజిరెడ్డి ,ముద్దం చందు ,కాదాసి అఖిల్, పంబాల శ్రీనివాస్, రంగు శంకరయ్య, మల్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు

**చొప్పదండి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ లో 33 శాతం మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకున్నందుకు నిరసనగా బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు.మహిళలు చట్టసభల్లోకి అడుగుపెడితే ఎక్కడ బిజెపికి పేరు వస్తుందోనని అక్కసుతో అడ్డుకోవడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు అవమానమని, ఈ చారిత్రక ద్రోహం పట్ల మహిళా లోకం తీవ్ర ఆగ్రహజ్వాలలతో రగిలిపోతోందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13 వ కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, జిల్లా నాయకులు గుర్రం సమరసింహ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా కుమార్, చల్ల అనూష్ ,బీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి, పట్టణ నాయకులు జాగీరి రాజేందర్ ,బొడిగె ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఏర్పాటుకు వినతి

**చొప్పదండి, ఏప్రిల్ 18 ( ప్రజాజ్యోతి):** పద్మశాలి చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయాలని చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం, యువజన సంఘం అధ్యక్షులు తిరుపతి,సత్యం అధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం .సత్యం కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే సత్యం తప్పకుండా ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చారు. పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్, ముఖ్య సలహాదారులు సాంబయ్య, వల్లాల క్రిష్ణహరి, మల్లేశం, రాము, వల్లాల మహేష్,యువజన సంఘం సభ్యులు కళ్యాణపు శ్రీనివాస్,సామల వెంకటేష్, మంచికట్ల మల్లేశం, కస్తూరి సాయి, దాసరి మునిందర్, ఆడేపు గంగరాజు తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**కథలాపూర్, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ ఆకుల సుజాత రాజేందర్, ఉప సర్పంచ్ రాజేందర్, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చలివేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# వేములవాడ ముఖచిత్రాన్ని మార్చేందుకు స్పెషల్ డ్రైవ్

- వేములవాడ పట్టణ ముఖచిత్రాన్ని మార్చేందుకు మున్సిపల్ చైర్మన్ స్పెషల్ డ్రైవ్*
- తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న చైర్మన్*



**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణ ముఖచిత్రాన్ని మార్చేయడమే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో వేగంగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను స్ఫూర్తిగా తీసుకున్న ఆయన శనివారం తన సొంత వార్డు అయిన 15వ వార్డులో పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. మురికి కాల్వల పూడికతీత పనులను దగ్గరుండి పరిశీలించడమే కాకుండా పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు మరియు మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కేవలం పారిశుధ్యానికే పరిమితం కాకుండా వార్డులో కొత్తగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించడం మరియు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణ ప్రజలకు కోరకు సి సి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 4.20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా 15 వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కొలతలు పూర్తి చేయించడం వంటి పనులతో తనదైన శైలిలో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 15వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని అలాగే పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తూ వేములవాడను సర్వాంగ సుందరంగా మారుస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటున్న చైర్మన్ పర్యటన లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి . మున్సిపల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచడమే కాకుండా అభివృద్ధి విషయంలో రాజీలేని ధోరణితో ముందుకు సాగుతున్న ఆయన పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనన్యతో పాటు మున్సిపల్ అధికారులు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి: రైతుల ఆవేదన

**ముస్తాబాద్, ఏప్రిల్18( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గ్రామాల రైతులు వరి ధాన్యాన్ని కోసుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి పోసినా, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ రైతుల సమస్యలను పట్టించుకోకుండా కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. అకాల వర్షాలు పడితే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని, అలాగే ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బిజెపి నిరసన.



**కొనరావుపేట, ఏప్రిల్.18(ప్రజాజ్యోతి)** పార్లమెంటులో 33 శాతం మహిళా బిల్లుకు వ్యతిరేకంగా అడ్డుకున్నందుకు నిరసనగా కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ తగలబెట్టే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకున్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్, ఉపాధ్యక్షులు చింతల పరుశరాములు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ ,దుర్గం తిరుపతి, విజయ్, పిల్లి వెంకటి, తదితరులు ఉన్నారు.

## డయాలసిస్ కేంద్రం పరిశీలన



**జమ్మికుంట,ఏప్రిల్18 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పరిసర ప్రాంత కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మంజూరైన డయాలసిస్ కేంద్ర ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పరిశీలించారు. డీసీహెచ్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పడకలు, గదులు, స్థలం, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కేంద్రం వల్ల రోగులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమీపంలోనే చికిత్స పొందగలరని తెలిపారు. అనంతరం లేబర్ రూమ్, వార్డులు, రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గర్భిణీలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సదానందం, డిహెచ్ఈ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు, విరమణ సర్వసాధారణం



**చొప్పదండి ఎమ్మెల్యే ఎం.సత్యం**

**చొప్పదండి, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, విరమణ సర్వసాధారణమని, అయితే చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించిన వారు ఎల్లప్పుడూ గుర్తుండిపోతారని ఎమ్మెల్యే ఎం.సత్యం అన్నారు. శనివారం ఆయన స్థానిక జెడ్పి హెచ్ఎస్ (బాలురు) హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చందు, మున్సిపల్ చైర్ పర్సన్ సరిత, వైస్ చైర్ పర్సన్ మానస, మాజీ జెడ్పిటిసి సాంబయ్య, ఆర్నకొండ జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శ్రీనివాస్, పిడి కృష్ణ, రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, బిజెపి నాయకులు శ్రవణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బీజేపీ నిరసన.. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**ముస్తాబాద్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో 33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.అలాగే యూపీఏ పాలనలో మహిళల ఆరోగ్యం, ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదని, ఇప్పుడు కూడా అదే ధోరణిని కొనసాగిస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా మహిళల ఆశలను దెబ్బతీసిందని, మహిళలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. మహిళల రాజకీయ ప్రగతిని అడ్డుకుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, బాధ నరేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, కుడుకల జనార్ధన్, కరెడ్ల రమేష్ రెడ్డి, నర్ర ప్రశాంత్, పున్నం అనిల్, పిట్ల రాజు, కాసారపు రవి, నవీన్, పల్లె తిరుపతి, యాదగిరి, కదిరే తిరుపతి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నన్ను ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్న నాతోటి ఉప సర్పంచ్లకు కృతజ్ఞతలు

**గొల్లపెల్లి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి** శనివారం రోజున గొల్లపెల్లి మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నికయినా ముత్యాల స్వామికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు గొల్లపెల్లి మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షునిగ మండలంలోని మల్లన్నపేట్ గ్రామనికి చెందిన ముత్యాల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయారు మండలానికి చెందిన వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నాఎన్నికకు కృషి చేసిన గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడ జరిగింది. అరవింద్ గౌడ్, దట్నూర్ సర్పంచ్ బేక్కం గంగన్న,గోవిందుపల్లి సర్పంచ్ మ్యాక స్వామి కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రెవెళ్ల సత్తన్న,మాజీ సర్పంచ్ రెవెళ్ల లింగన్న ఇశ్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,అబ్బాపూర్ మాజీ సర్పంచ్ పురాంశెట్టి వెంకటేశం, ఇశ్రాజ్ పల్లి మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్‌గౌడ్ వివిధ గ్రామాల నూతన సర్పంచులు ఉప సర్పంచ్ లు మరియు తదితరులు పాల్గొన్నారు



## ఒగ్గు శ్రీనిధి యాదవ్ కు సన్మానం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం దగ్గర ఒగ్గు శ్రీనిధి యాదవ్ కు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలు లో 884 మార్కులు సాధించినందుకు తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బందారు బాల్రెడ్డి ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ శ్రీనివాసులు సంయుక్తంగా శాలువాతో సన్మానించారు అభినందించారు.

## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఈసీ సభ్యుడిగా డా.జి.నరసింహా



**కొడిమ్యాల,ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి):-** మండలం నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహా జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు.

## ప్రమాదాల నివారణకు రేడియం స్టికర్లు ఏర్పాటు

**ముస్తాబాద్, ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా, ఎస్ఐ సి.హెచ్. గణేష్ ఆధ్వర్యంలో నేడు నామాపూర్ నుండి గూడెం గ్రామాల మధ్య ఉన్న రహదారి మలుపుల వద్ద చెట్లకు రేడియం స్టికర్లు అమర్చడం జరిగింది. ఈ స్టికర్లు రాత్రి సమయంలో కూడా స్పష్టంగా కనిపించి, వాహనదారులకు ముందస్తు హెచ్చరికగా ఉండి ప్రమాదాలను నివారించేందుకు సహాయపడతాయి.

# కేంద్రానిది నియంతృత్వ వైఖరి.. మహిళా బిల్లుపై బీజేపీ డ్రామాలు చేస్తుంది

**ప్రభుత్వ విప్**
**ఆది శ్రీనివాస్ ఘాటు విమర్శలు**




**వేములవాడ,ఏప్రిల్,18:ప్రజాజ్యోతి** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ద్వయం రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడం ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని పేర్కొంటూ, ఇది కేంద్ర ప్రభుత్వ అహంకారానికి తగిన సమాధానమని అభివర్ణించారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. 2023లో ఆమోదం పొందిన బిల్లును 2024 ఎన్నికల్లో అమలు చేయకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు.

రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టడం మహిళల హక్కులను వాయిదా వేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లును విడిగా తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం*

"తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన తేజస్వి సూర్య వ్యాఖ్యలను కిషన్ రెడ్డి సమర్థించడం సిగ్గుచేటు. దీనిపై తెలంగాణ సమాజానికి ఆయన సమాధానం చెప్పాలి."

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, మహిళలను మరియు దక్షిణాది రాష్ట్రాలను మోసం చేసే ప్రయత్నాలకు తగిన సమయంలో ప్రజలే సమాధానం ఇస్తారని ఆయన హెచ్చరించారు.

## డ్రైనేజీ పనిని ప్రారంభించిన సర్పంచ్

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మీర్జంపేట్ .గ్రామపంచాయతీ పరిధిలోని. కొత్తపల్లి .గ్రామంలో గల. జెండా గద్దె నుండి. ఎర్రకుంట చెరువు వరకు. చేస్తున్న డ్రైనేజీ పనులను .సర్పంచ్ పోచాల.శైలజ. సదానందం లు.శనివారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. గౌర్రె సుమలత. ఉదయ్ కుమార్. గోపు హేమలత. కొమరయ్య. పులి చంద్రయ్య. గోపు కనకయ్య .పుప్పాల. రవి. గడవేన. చంద్రమౌళి .కలవేన. సాగర్. గోపు సారయ్య. దాన పెల్లి. రమేష్. తదితరులు పాల్గొన్నారు.



**20 న.జగిత్యాలలో నిర్వహించే .బి.ఆర్.ఎస్. భారీ బహిరంగ .**

## సభను జయప్రదం చేయండి.

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

ఈనెల 20 నజగిత్యాల పట్టణంలో. టిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు. మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి .మాజీ ఎం.పీ.పీ నూనేటి సంపత్. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు. మాజీ మంత్రులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ .నాయకులు కార్యకర్తలు .తదితరులు పాల్గొన్నారు.



## మరిమడ్ల లో టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట, ఏప్రిల్.18(ప్రజ జ్యోతి)** కొనరావు పేట మండలం మరిమడ్లలో టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, తెలిపారు. ఇందులో భాగంగా చాతి ఎక్రేలు నిర్వహించారు గ్రామస్తులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టీబి వ్యాధి గుర్తింపుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రషీద్,పద్మజ,ఎస్ టిఎస్ జేత్య,గంగాధర్,రేడియో గ్రాఫర్ బాలు, ఏఎన్ఎం జ్యోతి,ఆశలు పాల్గొన్నారు.

# రహదారిపై నిలిచిన వాహనాలు

**ఈదురు గాలులకు రోడ్డుపై నేలకొరిగిన వృక్షాలు...**



కొనరావుపేట, ఏప్రిల్.18(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి మర్రిమడ్ల గ్రామంలో శనివారం కురిసిన ఈదురు గాలివాన బీభత్సానికి నిమ్మ పెల్లి మరిమడ్ల ప్రధాన రహదారిపై బలమైన గాలులు పీచడంతో చెట్లు వేరుతో సహా కూలి రహదారిపై పడడంతో వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. రహదారిపై నిలిచిన వాహనాలు ఈదురుగాలుల దాటికి రహదారికి ఇరువైపులా ఉన్న వృక్షాలు ఈదురు గాలివానకు రోడ్డుపై విరిగిపడడంతో ఆటు సిరిసిల్ల నిజామాబాద్ జిల్లా ఇటు మండల కేంద్రానికి వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రెండు కిలోమీటర్ల వరకు వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. స్థానికులు వాహనదారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం కొంత ఉరాట కలిగించింది.

# సీఎం సభను జయప్రదం చేయండి

**విప్వ. ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణారావు.**



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** ఈనెల 20న కాటారంలో నిర్వహించే. సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు. జనాన్ని తరలించి. సభను జయప్రదం చేయాలని .విప్వు ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు .కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. మక్కల కొనుగోలు కేంద్రాన్ని. ఆయన శనివారం రోజున ప్రారంభించారు. మొక్కల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారి తహసిల్దార్ రాముడు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఏవో సంధ్య .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. వివిధ గ్రామాల సర్పంచ్ లు.మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 33% రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధి కి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ మరియు కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంకా గాంధీలు మాత్రమే డీలిమిటేషన్ సాకుతో ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ,జిల్లా మీడియా కన్వీనర్ కసుగంటి రాజు,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గుర్రం అనసూర్య,కొడం భవిత,వేముల వైశాలి,దాసరి పూర్ణిమ,బీజేపీ జనరల్ సెక్రటరీలు ఇటుకల రాజు,కోస్ని వినయ్,అంచె శ్రీనివాస్, జిందం సంతోష్,కాలి చరణ్,బొజ్జ తిరుపతి పాల్గొన్నారు.

## మాజీ మంత్రులకు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి

**తిమ్మాపూర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి )**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో శనివారం మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హరీష్ రావు లకు ఘన స్వాగతం పలికారు సోమవారం జరగబోయే చలో జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ సమక్షంలో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి గెస్ట్ హౌస్ కు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ , హరీష్ రావు,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల పక్షాన ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు రమేష్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు నాయిని వెంకట్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి,ఎడ్ల బుచ్చిరెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, మాతంగి లక్ష్మణ్, పోతురాజు దేవేందర్, మధన రాజేందర్, గడ్డి రమేష్, అడిచెర్ల సత్యనారాయణ ,ఎడ్ల అంజిరెడ్డి, గూడ తిరుపతి, మశెట్టి శివకృష్ణ, నీలం ఓదెల్, తిరుపతి రెడ్డి,పాల్గొన్నారు.




## యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లకు శాలువాలతో ఘన సన్మానం

ధర్మారం, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్):రహదారి భద్రతకు కట్టుబడి ప్రమాదరహితంగా సేవలందించిన డ్రైవర్లను కరీంనగర్ టూ డిపోలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ధర్మారం మండలం కమ్మర్ ఖాన్ పేట గ్రామనికి చెందిన పులిపాక ప్రసాద్ ఆర్టీసీలో డ్రైవర్ గా ఉత్తమ సేవలందించగా, ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.డిపో మేనేజర్ శ్రీనివాస్,సిఐ విజయలక్ష్మి,డిఐ బాలయ్య కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లుగా ఎంపికైన పులిపాక ప్రసాద్, లచ్చయ్య,నరేష్ లను శాలువాలతో సత్కరించారు. వారి సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి బాధ్యతాయుత సేవలతో ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ఇతర డ్రైవర్లకు స్ఫూర్తిగా నిలిచేలా అవగాహన కల్పించామని నిర్వాహకులు తెలిపారు.

## తేజస్వి సూర్య రాజీనామా చేయాలి

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముష్కం దత్తాత్రేగౌడ్....**



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 18 (ప్రజా-జ్యోతి)** తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచే విధంగా కర్ణాటక పార్లమెంట్ సభ్యుడు తేజస్విని సూర్య పార్లమెంట్లో మాట్లాడిన విధానంతో నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజానీకం తో పాటు 1200 మంది తెలంగాణ అవర్ వీరులు అవమానపరిచారని వెంటనే రాజీనామా చేయాలని ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు

# మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరిపై బీజేపీ నిరసన

**ఇల్లందకుంట, \ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** మహిళా రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఖండిస్తూ ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల అమలు దశలో ఉన్న సమయంలో కాంగ్రెస్ అడ్డుపడటం దేశ మహిళల ఆకాంక్షలకు విఘాతం కలిగించడమేనని విమర్శించారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అందకుండా చేయడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళలు తగిన సమాధానం ఇస్తారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు గుడికందుల పావని, చిట్ల పావని, చింతల ఐలయ్యతో పాటు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -18 (ప్రజాజ్యోతి)** ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఇండ్ల గణనకు సన్నాహాలు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ప్రారంభం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 18: (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సెన్సెస్-2027లో భాగంగా తొలి దశ ఇండ్ల గణనకు అధికారులు సన్నాహాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్ ప్రారంభించిన ఈ శిక్షణ మొదటి బ్యాచ్‌కు ఏప్రిల్ 18 నుంచి 21 వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్యదర్శన్ మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా సిబ్బంది జాగ్రత్తలు పాటిస్తూ ఖచ్చితమైన సమాచారాన్ని సమయానికి సేకరించాలని సూచించారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సందేహాలను గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ పాలన సిబ్బందితో చర్చించి పరిష్కరించుకోవాలని చెప్పారు.శిక్షణలో ఫీల్డ్ ట్రైనర్లుగా జి. కోటేశ్వరరావు (గణితం), పి. లచ్చయ్య (జీవశాస్త్రం) వ్యవహరిస్తుండగా, సాంకేతిక అంశాలపై ఏఎస్ఓ భవాని మార్గనిర్దేశం చేస్తున్నారు. తొలి రోజు శిక్షణలో ఇండ్ల గణన విధానం, లేఅవుట్ మ్యాప్ తయారీ, అప్లికేషన్ వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు.



## ఉద్యమకారుల ఫోరం నాయకుల అరెస్టు సిగ్గుచేటు: జేకే

**ఇల్లందకుంట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు చర్య అని ఉద్యమకారుల ఫోరం హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జేకే తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో సెక్రటేరియట్ ముట్టడికి దిగిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు వంటి కీలక హామీలను ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు లాఠీ దెబ్బలు, తుపాకీ తూటాలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి అనేక పోరాటాలు చేసిన విషయం మరువకూడదన్నారు. అలాంటి ఉద్యమకారులు ఈరోజు తమ హక్కుల కోసం మళ్లీ రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు విషయమై స్పష్టమైన విధివిధానాలను ప్రకటిస్తూ ప్రత్యేక కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

## శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

**గంభీరావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యో-తి);**గంభీరావుపేట మండల కేంద్రంలోని శనివారం రోజున శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ చేతుల మీదుగా శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించినారు. 21ఏప్రిల్26 మంగళవారం రోజున సాయంత్రం4 గంటలకు గాయత్రి ఫంక్షన్ హాల్ లో శ్రీ సీతారామ హిందూ సమ్మేళన కార్యక్రమం గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమంనిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ



జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, పొన్నాల పల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, ,బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్, దేవేందర్ గౌడ్, ,బండ దేవయ్య పత్తి స్వామి, దేవసాని కృష్ణ కృష్ణ కాంత్ యాదవ్, కొక్కు దేవేందర్, అక్క పెల్లి బాలయ్య, గంట అశోక్, ఎక్కల దేవి చంద్రం, ప్రశాంత్ రావు, రాజు, ఎక్కల దేవి జమున, వినోద్ రెడ్డి,శనిగరం సర్వోత్తమ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**రామడుగు, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి) :**పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డి డబ్ల్యూ ఓ సరస్వతి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జావా అనంత రెడ్డి అధ్యక్షన భూషణ్ పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీ డబ్ల్యూ ఓ సరస్వతి హాజరయ్యారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల యొక్క మెదడు అభివృద్ధి గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబంలో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం




మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం ప్రీ స్కూల్ ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రాజేశ్వరి, సూపర్వైజర్ రేణుక, ఉప సర్పంచ్ రజిత, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 'పోషణ్ అభియాన్' సంబరాలు

**ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషణ్ అభియాన్' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రీస్కూల్ మేళా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ దార సురేష్, ఎంఆర్ఓ భాస్కర్, ఎంపీడీఓ రాజేశ్వరరావు, ఎస్ఐ క్రాంతి కుమార్, ఐకేపీ ఏపీఎం స్వామి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు ప్రీస్కూల్ మేళాలో ఏర్పాటు చేసిన విద్యా సామగ్రి, చార్టులను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సుగుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం ద్వారా వారికి మానసిక ఉల్లాసం, శారీరక బలం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, ధాన్యాలు, పౌష్టికాహార పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించగా అందర్నీ ఆకట్టుకున్నాయి. అంగన్వాడీ టీచర్లు, మహిళలు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇన్సెంటివ్ రికవరీపై ఆవునూరు డీసీసీ బ్యాంక్ ఉద్యోగుల ఆగ్రహ నిరసన

**ముస్తాబాద్: ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి):** డీసీసీ బ్యాంక్ ఉద్యోగులకు మంజూరు చేసిన ఇన్సెంటివ్‌ను తిరిగి రికవరీ చేయాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండలం ఆవునూరు డీసీసీ బ్యాంక్ ఉద్యోగులు శాఖ కార్యాలయం ముందు ఆగ్రహ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ శర్మ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, బ్యాంకు వ్యాపారాభివృద్ధి కోసం సమయానికి అతీతంగా అహర్నిశలు కృషి చేసినందుకు పాలకవర్గం మరియు అధికారుల ఆమోదంతో 2023-2024 మరియు 2025 సంవత్సరాలకు గాను ఇన్సెంటివ్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఉద్యోగులు తీసుకున్న ఇన్సెంటివ్‌పై ఆదాయపన్ను చెల్లించారని, ఇప్పుడు రికవరీ చేయడం వల్ల వారు రెండువిధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసనలను మరింత తీవ్రతరం చేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## హోటల్ బాబాయి అనారోగ్యంతో మరణం

**మల్లారెడ్డిపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నేవూరిచేవాన్ రెడ్డి హోటల్ బాబాయ్ అనారోగ్యంతో గత కొంత కాలంగా బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. అనేక సంవత్సరాలుగా ఎల్లారెడ్డిపేట బస్టాండ్లో హోటల్లో వడలు ,టిఫిన్ పూరి ప్రావీణ్యంతో వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల గుర్తింపు ఉంది ఆయన మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



# రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి విద్యార్థిని ప్రతిభ: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహం (సుల్తానాబాద్) విద్యార్థిని శ్రావ్యకు ప్రథమ బహుమతి***
- **హైదరాబాద్‌లో మంత్రుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్న విద్యార్థి**




**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్- 18 ప్రజా జ్యోతి;**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో, సుల్తానాబాద్ ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహానికి చెందిన సందవేణి శ్రావ్య తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఏప్రిల్ 14న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో *శ్రావ్య పురస్కారాన్ని అందుకుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ (సీతక్క), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్* చేతుల మీదుగా ₹2,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం, మెమెంటోను అందుకున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా *కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థి శ్రావ్య* ను కలెక్టరేట్ లో ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటూ విద్యార్థులు ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రవణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి వి. మాధవి తదితరులు పాల్గొన్నారు.



## 20న జరిగే సీఎం పర్యటనను విజయవంతం చేయాలీ..

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి;**ఈనెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని శనివారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని దిశా నిర్దేశం చేసిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నుగుల్లా మల్లయ్య,కౌన్సిలర్లు గ్రామ సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు...

# ముగిసిన కేసీసీ క్రికెట్ పోటీలు.

**కనగర్తిలో విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు...**

**కోనరావుపేట, ఏప్రిల్.18(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం కనగర్తిలో రెండు రోజులుగా జరుగుతున్నకేసీసీ టోర్నమెంట్ పోటీలు శనివారం ముగిశాయి. మత్తు పదార్థాలపైఅవగాహన కోసం నిర్వహించిన ఈ పోటీల్లో కింగ్స్ 11 టీమ్ ప్రథమస్థానంలో నిలిచింది. ఈ టీమ్కు ఉపసర్పంచ్ వంగపల్లి శేఖర్, వార్డుసభ్యులు సింగం నరేశ్, బత్తుల రమేశ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మల్యాల స్వామిదాస్, ప్యాక్స్ మాజీ వైస్చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, కేసీసీ సభ్యులు, యువకులుపాల్గొన్నారు.






## అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే

**టి డి పి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి )**అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని టిడిపి నాయకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఈ పాఠశాలలకు ఆమోదం తెలుపుతూ కరీంనగర్ మండలం రేకుర్తి గ్రామంలో భూమి కేటాయించినట్లు తెలిపారు.అప్పటి ఆర్థిక మంత్రి పూసపాటి అశోక గజపతిరాజు చేత పాఠశాలలకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం అంధుల ఆశ్రమ పాఠశాలలో 100 మంది, బధిరుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నట్లు వెల్లడించారు.టిడిపి పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి మాజీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల నిరసన

**రామడుగు, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి)**

రామడుగు మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ గారి ఆధ్వర్యంలో 131వ రాజ్యాంగ సవరణను బిల్లును ప్రవేశపెట్టిన పార్లమెంటులో విగిపోయింది మహిళ సాధికారత హక్కులను కోల్పోయే విధంగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు కుట్ర పన్ని బిల్లును విగిపోయేలా చేసి యావత్ మహిళా సమాజాన్ని అవమాన పరిచే విధంగా చేసిన మిత్రపక్షాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొలపురి రమేష్. దళిత మోర్చా అధ్యక్షులు చంటి జితేందర్. సందల పలకల మహేందర్. అనుపురం శంకర్ . పూరెల్ల రాజశేఖర్ .మాదం శివ. అనుపురం శ్రీనివాస్ .కడరి శ్రీనివాస్. వేముల రమేష్. జిట్టవేణి అంజి .వేముల అనీల్. గంటే అనిల్. కడార్ అశోక్. గుర్రం రంజిత్. ప్రవీణ్ . పూరెల్ల సన్నీ. అనుపురం సాగర్. గంటల గంగారెడ్డి. జవాజి సంజీవ్ .రాగం లక్ష్మణ్ .బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# డ్రైవర్లలో రోడ్డు భద్రతపై చైతన్యం

**సుల్తానాబాద్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 18: (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా శనివారం సుల్తానాబాద్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పాఠశాల బస్సులు, లారీలు, వాన్లు, ఆటోలకు చెందిన డ్రైవర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రామ్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని స్పష్టం చేశారు.

హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంట అయిన 'గోల్డెన్ అవర్'లో బాధితులకు తక్షణ వైద్యం అందించడం ప్రాణాలను కాపాడగలదని వివరించారు.

కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపర్చేందుకు ముఖ్య కూడళ్ల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించేందుకు 35 మంది డ్రైవర్లకు హెల్మెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.







# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**
- **హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -18 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

**ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డుఏర్పాటు




**ధర్మారం,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్)**:పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల వద్ద గత కొన్ని నెలలుగా ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యార్థులు అనారోగ్యం పాలైతే హాస్పిటల్ వెహికల్స్ ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుంచు మల్లేశం ఇటీవల కరీంనగర్ ఆర్టీసీ డిపో వన్ మేనేజర్ ను కలిసి దరఖాస్తు ఇవ్వగా అక్కడ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ సూచించారు.డిపో మేనేజర్ సూచనల మేరకు మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సుంచు మల్లేశం తన సొంత ఖర్చులతో ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డును శనివారం పాఠశాల గేటు బయట ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం దారుణమని,ఉపాధ్యాయులు పత్తిపాక ఎక్స్ రోడ్ వద్ద దిగి అక్కడే ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని నైట్ డ్యూటీ అనంతరం ఉపాధ్యాయులు పాఠశాల నుండి నడిచి వెళ్లడం వల్ల వారికి భద్రతా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు,సంబంధిత మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని మల్లాపూర్ గురుకుల పాఠశాల వద్ద ఆర్టిసి బస్సులను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ అరుణ,వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి,మాజీ పేరెంట్స్ కమిటీ నాయకులు వడ్కాపురం రవి,కాంపల్లి తిరుపతి,మెట్పల్లి నరేష్, జుంజి పెల్లి నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరైవ్ అలైవ్ కార్యక్రమం



**గంగాధర ఏప్రిల్ 18: (ప్రజా జ్యోతి)**:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "ఆరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని శనివారం గంగాధర మండలం మధురానగర్‌లోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు .ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను పోలీస్ అధికారులు నిర్వహించారు. ముఖ్యంగా యువతీ యువకుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించేందుకు మహిళలకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే డ్రైవర్లకు యూనిఫారాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ , చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ చారి,ఎంపీడీవో రాము , తహశీల్దార్ రజిత , గంగాధర ఎస్సై వంశీకృష్ణ , చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, డ్రైవర్లు, మహిళలు మరియు ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.



# హెల్మెట్ లేకుండా ప్రయాణం ప్రమాదకరం: ఎస్సై ఆవుల తిరుపతి

**వీణవంక, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి )**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం చివరి రోజు సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలో చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రాణాపాయం నుంచి ఎలా రక్షణ లభిస్తుందో, అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాలను సులభంగా అర్థమయ్యేలా ప్రజలకు తెలియజేశారు.హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులను గులాబీ పువ్వు, అరటిపండు, వాటర్ బాటిల్ ఇచ్చి అభినందించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, గులాబీ పువ్వు అందిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో ఎలాంటి జరిమానాలు విధించకుండా హెచ్చరికతో విడిచిపెట్టారు.మరల హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని, ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై తిరుపతి సూచించారు.